**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.27.06-2018.**

# కారు ప్రమాదం కేసులో ఇద్దరు కారు డ్రైవర్‌లకు జరిమాన

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని సత్యన్నారాయణపురం, నున్న పోలీస్‌స్టేషన్‌లలో 2017, 2018 సంవత్సరాలలో నమోదైన **క్రైం.నెం.477/2017, 345/2018 సెక్షన్ 279 ఐ.పి.సి.** కేసులో నిందితులైన 1) కృష్ణలంక పరిధికి చెందిన బోయిన దుర్గా కిషోర్(49) 2) పోరంకి గ్రామానికి చెందిన అడపా నాగమల్లేశ్వర రావు(26)లకు ది.27.06.2018న 2వ మరియు 3వ స్పెషల్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నిందితులు ఇద్దరు నేరం ఒప్పుకున్నందున నిందితులకు రూ.1,000/- మరియు రూ.500/- జరిమానా విధించడం జరిగింది.

పై సత్యన్నారాయణపురం కేసుకు సంబంధించి ది.18.08.2017వ తేది ఉదయం 9.30 గంటల సమయంలో కృష్ణా జిల్లా, జీ-కొడూరుకు చెందిన కానాసాని ఫణీంద్ర తనకున్నటువంటి ఎపి07వివై**/టి/ఆర్7181** నెంబరుగల కారులో ఇబ్రహీంపట్నం జెన్‌కో ఆఫీసు నుండి గుణదల జెన్‌కో ఆఫీసుకు బి.ఆర్.టి.ఎస్ రోడ్డులో వస్తూ ఉండగా సత్యన్నారాయణపురం పరిధి శారదా కాలేజ్ వద్దకు వచ్చు సరికి తన వెనుక వైపున వస్తున్న టి.ఎస్09ఇఇ1516 నెంబరుగల కారు నడుపుతున్న వ్యక్తి అజాగ్రత్తగా నడిపి తన కారును గ్రుద్దడం వలన తన కారు డ్యామేజ్ అయినట్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సత్తయన్నారాయణపురం పోలీస్‌స్టేషన్ హెచ్.సి-258 శ్రీ డేవిడ్ గారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగింది.

పై నున్న పోలీస్‌స్టేషన్ కేసుకు సంబంధించి ది.19.06.2018వ తేది సాయంత్రం 5 గంటల సమయంలో విజయవాడ, రామవరప్పాడుకు చెందిన సిరివరపు అచ్యుత్ తను నడుపుతున్న ఎపి03బివి0005 నెంబరుగల కారులో నున్న కండ్రిక నుండి బయలుదేరి నున్న పోలీస్‌స్టేషన్ దగ్గర యూటరన్ తిరుగుతుండగా తనకు ఎదురుగా వెళ్ళుతున్న ఎపి16టివిసి2535 నెంబరు గల కారు నడుపుతున్న వ్యక్తి అజాగ్రత్తగా ఒక్క సారికగా వెనుకకు రావడం వలన తన కారు కుడివైపు బాగాన డ్యామేజ్ అయినట్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నున్న పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ శ్రీ కె.నాగేశ్వర రావు గారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగింది.

దర్యాప్తులో భాగంగా పై నిందితులు ఇద్దరు ది.27.06.2018న కోర్టులో నేరం ఒప్పుకున్నందున, 2వ మరియు 3వ స్పెషల్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు వారు నిందితులకు రూ.1,000/- మరియు రూ.500/- జరిమానా విధించడం జరిగింది.

---xx---